అశోక్‌నగర్ పాఠశాలలో ప్రార్థనలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

మొదటిరోజు హాజరు అంతంతే..

కమాన్‌చౌరస్తా, జూన్12: జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు తెరుచుకున్నాయి. ఉదయం 9కే పాఠశాలలు ప్రారంభమైనా 9.30గంటల నుంచే తరగతులు ప్రారంభించారు. అయితే, మొదటిరోజు కావడంతో విద్యార్థులు తక్కువ సంఖ్యలో పాఠశాలలకు వచ్చారు. సర్కారు బడుల్లో విద్యార్థుల సంఖ్య పెంచాలనే ఉద్దేశంతో ఈ నెల 6నుంచి బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించినా, అది మొక్కుబడిగానే సాగింది. మంగళవారం వరకు 70మంది విద్యార్థులే చేరినట్లు తెలిసింది. ఈ కార్యక్రమం ఈ నెల 19వరకు ఉన్నా.. కొత్తగా పాఠశాలల్లో చేరే విద్యార్థుల సంఖ్య పెరుగుతుందనే ఆలోచన ఉన్నతాధికారుల్లో లేకుండాపోయింది.

19మంది టీచర్లు.. తొమ్మిది మంది స్టూడెంట్లు

జిల్లా కేంద్రంలోని అశోక్‌నగర్ ఉన్నత పాఠశాలలో మొదటిరోజు విద్యార్థుల సంఖ్య కంటే ఉపాధ్యాయుల సంఖ్యే ఎక్కువగా కనిపించింది. ఈ పాఠశాలలో ప్రిన్సిపాల్‌తో పాటు మొత్తం 19ఉపాధ్యాయులు, సిబ్బంది విధులకు హాజరుకాగా, 219మంది విద్యార్థులకు గానూ తొమ్మిది మందే హాజరయ్యారు. అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో ఇటీవల జిల్లాలోని పలు పాఠశాలకు రంగులు వేశారు. జిల్లా కేంద్రంలోని కార్ఖానగడ్డ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రంగులు వేసి ముస్తాబు చేసినా.. గోడలకు వచ్చిన పగుళ్లు పూడ్చలేదు. ఏటా వానకాలంలో క్రాక్స్ నుంచి నీరు తరగతి గదిలోకి వచ్చి విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆ గది పక్కనే మరో గది పాడవ్వగా, ఆ గదిని పూర్తిగా మూసివేశారు. ఈ తరగతి గదులకు సైతం తలుపులు లేకపోవడం గమనార్హం.

పాఠశాలల్లో చేర్పించాలి

ఇల్లందకుంట జూన్ 12: పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని ఎంఈవో రాములునాయక్ సూచించారు. బడిబాటలో భాగంగా గురువారం బుజునూర్, సీతంపేట గ్రామాల్లో ర్యాలీ చేపటి, పిల్లల తల్లిదండ్రులతో మాట్లాడారు. ఇక్కడ హెచ్ ఎం మాలతి, ఉపాధ్యాయులు ఉన్నారు.

NOTICE
IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE AT: HUZURABAD
E.□. No. of 2025
IN
E.P.NO. 09 of 2022

Between:
Ravikanti Rajendra Kumar S/o. Ramanaiah, age 58 years, Occ: Govt. Teacher, R/o. Jammikunta town and mandal of Karimnagar district. ...Petitioner/Dhr
AND
Sringarapu Saral Kumar S/o. Agaiah, Aged about 58 years, Occ: Business, R/o. Peddampally village of Jammikunta Mandal, presently at # 2-5-55, A.P.H.B. Colony, Jammikunta town and mandal of Karimnagar District ...Respondent/Jdr
To
Sringarapu Saral Kumar S/o. Agaiah, Aged about 58 years, Occ: Business, R/o. Peddampally village of Jammikunta Mandal, presently at #2-5-55, A.P.H.B. Colony, Jammikunta town and mandal of Karimnagar District.

Please take notice that, the above named petitioner/Dhr filed the above E.A./E.P. for sale of property against you the respondent/Jdr and the case is posted on 25-06-2025 for your appearance, if you have any objection in this regard you may appear before the Hon'ble Senior Civil Judge Court at Huzurabad by person or by pleader on 25-06-2025 at 10:30 a.m., otherwise the matter will be proceeded according to law.

Date: 12-06-2025
// By order of the Court //
Sd/- **P. SRIDHAR BABU**
B.A.,LL.B., P.G.D.B.M.,
Advocate - Huzurabad, Dist: Karimnagar

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★**Wanted Female Accountants,** Qul: B.Com(Accounts), Exp: 2 Yrs in Tally Software, Job Location Karimnagar, Salary: 12K-15K per Month, Negotiable, Interested candidates can send resume: 8977919477 (Whatsup), email: anilcholleti.ca@gmail.com.
NTK-350007

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

దరఖాస్తుల ఆహ్వానం

చిగురుమామిడి, జూన్ 12: మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ విద్యాలయంలో నైట్ వాచ్‌మెన్‌గా పని చేసేందుకు మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రత్యేకాధికారి సుజాత గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పదో తరగతి పాసైన మహిళా అభ్యర్థులు ఈ నెల 15 లోగా సంబంధిత పాఠశాలలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. అలాగే ముల్కనూరు మోడల్ స్కూల్ గర్ల్స్ హాస్టల్‌లో అసిస్టెంట్ కుక్‌గా పని చేసేందుకు మహిళా అభ్యర్థులు ఈ నెల 15లోగా కస్తూర్బా పాఠశాలలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

అల్ఫోర్స్‌లో ముగిసిన ఎన్సీసీ క్రెడిట్ వార్షిక శిక్షణ

రామడుగు, జూన్12: వెదిరలో గల అల్ఫోర్స్ హైస్కూల్‌లో పది రోజులుగా నిర్వహిస్తున్న ఎన్సీసీ కేడేట్ల శిక్షణ శిబిరం సోమవారం ముగిసింది. ఈ కార్యక్రమానికి గ్రూప్ హెడ్ క్వార్టర్స్ కమాండర్ సునీల్ అబ్రహం, కర్నల్ ఏకే జయంత్ హాజరై, మాట్లాడారు. విద్యార్థులకు దేశ రక్షణపై సమగ్రంగా అవగాహన కల్పించడమే కాకుండా, వాటిలోని విషయాలను ముఖ్యంగా దేశాన్ని పరిరక్షించే విధివిధానాలను విశ్లేషణాత్మకంగా తెలియజేస్తే విద్యార్థుల్లో ఆసక్తి పెరుగుతుందన్నారు. పది రోజులుగా కేడేట్లకు ఎలాంటి లోటు లేకుండా చక్కటి వాతావరణం కల్పించిన నరేందర్‌రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు. ఇక్కడ అడ్మిన్ ఆఫీసర్ కృష్ణ, సుబేదార్ మేజర్ సాగర్‌సింగ్ ఉన్నారు.

వివాహిత ఆత్మహత్య

తిమ్మాపూర్, జూన్ 12: ఓ వివాహిత ఆత్మహత్య చేసుకోగా.. భర్త, కుటుంబ సభ్యుల వేధింపులే కారణమని ఆమె కుటుంబసభ్యులు ఆరోపించారు. స్థానికుల వివరాల ప్రకారం.. అల్గునూర్ గ్రామానికి చెంది న స్వప్న(30)ను అదే గ్రామానికి చెందిన గూళ్ల వెంకటేశ్‌కు పదేండ్ల కిత్రం రూ.5లక్షల కట్నం, పదితులాల బంగారం ఇచ్చి పెండ్లి చేశారు. అప్పటి నుంచి అదనపు కట్నం తేవాలని స్వప్నను భర్త వెంకటేశ్‌తో పాటు అత్తామామలు భూలక్ష్మి-నర్సయ్య, ఆడబిడ్డ నూనె కనకలక్ష్మి-రవికుమార్ దంపతులు, వారి కొడుకు విష్ణు, మరో ఆడబిడ్డ రాధిక తరుచూ వేధింపులకు గురిచేశారు. ఈ క్రమంలో ఇంట్లో మళ్లీ గొడవలు కాగా.. మనస్తాపం చెందిన స్వప్న ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నది. స్వప్న తల్లి పిట్టల అనసూర్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎల్ఎండీ ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు.

మాజీ ఎంపీటీసీ మృతి

చిగురుమామిడి, జూన్ 12: రేకొండ మాజీ ఎంపీటీసీ చాడ శోభ(65) గురువారం అనారోగ్యంతో చెందారు. చాడ శోభ రేకొండ ఎంపీటీసీగా గెలుపొంది అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. వారి భర్త మాజీ ఎంపీపీ స్వర్గీయ చాడ ప్రభాకర్‌రెడ్డి స్ఫూర్తితో ప్రజాసేవ చేపట్టారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. బుధవారం చాతిలో నొప్పి రావడంతో కరీంనగర్‌లోని ఓ దవాఖానలో చికిత్స పొందుతూ మృతి చెందారు. వీరికి సింగిల్‌విండో డైరెక్టర్ చాడ శ్రీధర్‌రెడ్డి, చాడ మురళీధర్‌రెడ్డి కుమా రు ఉన్నారు. శోభ మృతి పట్ల సీపీఐ జాతీయ నేత చాడ వెంకటరెడ్డి, జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్, మాజీ ఎంపీపీ కొత్త వినీతశ్రీనివాస్ రెడ్డి, మాజీ జడ్పీటీసీలు అందె స్వామి, కూన శోభారాణి, గీకురు రవీందర్, సీపీఐ మండల కార్యదర్శి నాగేల్లి లక్ష్మారెడ్డి, సహాయ కార్యదర్శి సదాశివ, బోయిని అశోక్ సంతాపం వ్యక్తం చేశారు.

మహిళలు ఆరోగ్యంగా ఉండాలి

- కలెక్టర్ పమేలా సత్పతి
- పోలీస్, మున్సిపల్ సిబ్బందికి క్యాన్సర్ ఉచిత నిర్ధారణ శిబిరం

క్యాన్సర్ ఉచిత నిర్ధారణ శిబిరాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్ పమేలా సత్పతి, సీపీ గౌస్‌ఆలం, సనా చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు, వైద్యులు

విద్యానగర్, జూన్ 12: మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం, తద్వారా సమాజం ఆరోగ్యంగా ఉంటుందని కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. మహిళ తన ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇస్తూ తరుచూ ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. సనా చారిటబుల్ ట్రస్ట్, ఎంఎన్‌జే క్యాన్సర్ దవాఖాన హైదరాబాద్ ఆధ్వర్యంలో గురువారం కరీంనగర్ పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో పోలీస్, మున్సిపల్ మహిళా సిబ్బందికి క్యాన్సర్ ఉచిత నిర్ధారణ శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ హాజరై మాట్లాడారు. మహిళలు స్వీయపరీక్ష ద్వారా రొమ్ము క్యాన్సర్‌ను ముందస్తుగా గుర్తించవచ్చని, తద్వారా ప్రాణాపాయ ముప్పు ఉండదన్నారు. శుక్రవారం సభ ద్వారా ఈ విషయం పట్ల అవగాహన కల్పిస్తున్నామని, ఆరోగ్య మహిళా కార్యక్రమం ద్వారా వారికి ఉచిత వైద్య పరీక్షలు, క్యాన్సర్ స్క్రీనింగ్ చేస్తున్నామని తెలిపారు. తోటి మహిళలకు క్యాన్సర్ స్వీయ పరీక్ష పట్ల అవగాహన కల్పించాలని సూచించారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ, సనా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచితంగా మహిళలకు క్యాన్సర్ నిర్ధారణ శిబిరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని కొనియాడారు. ఈ శిబిరాల్లో క్యాన్సర్ లక్షణాలు గుర్తిస్తే వ్యాధి నిర్ధారించేందుకు మొబైల్ బస్ సైతం ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. ఆధునిక సాంకేతికతతో ఏర్పాటు చేసిన ఈ మొబైల్ బస్సులోని పరికరాల ద్వారా క్యాన్సర్ వ్యాధిని సత్వరమే గుర్తించవచ్చన్నారు. మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్ మాట్లాడుతూ, 800మంది మున్సిపల్ కార్మికులతోపాటు సుమారు 1,500 మంది మహిళా సిబ్బందికి వివిధ రకాల క్యాంపుల ద్వారా ఆరోగ్య పరీక్షలు చేయిస్తున్నామని తెలిపారు. ఎక్కడ క్యాంపు ఏర్పాటు చేసినా మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇక్కడ సనా చారిటబుల్ ట్రస్ట్ స్థాపకుడు సురభి సత్తయ్య, కోఆర్డినేటర్ సురభి నరసమ్మ, ఎంఎన్‌జే వైద్యులు డాక్టర్ ప్రణయ్, డాక్టర్ సుస్మితరెడ్డి ఉన్నారు.

రైతులు నష్టపోకుండా నూతన విత్తన చట్టం

సమావేశంలో మాట్లాడుతున్న తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్‌రెడ్డి

హౌసింగ్‌బోర్డుకాలనీ, జూన్ 12: రైతులు నష్టపోకుండా రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో నూతన విత్తన చట్టం ముసాయిదాను రూపొందిస్తుందని తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్‌రెడ్డి పేర్కొన్నారు. విత్తన కంపెనీలు, ఆర్గనైజర్స్, డీలర్లు, రైతులు, శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారుల అభిప్రాయ సేకరణకు గానూ రాష్ట్ర స్థాయి విత్తన కమిటీ సమావేశం గురువారం స్థానిక కేడీసీసీబీ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అందరి సూచనలు, సలహాలను పరిగణలోకి తీసుకుని కఠినతరమైన విత్తన చట్టాన్ని తీసుకువచ్చేందుకు కృషి చేస్తామన్నారు. విత్తనోత్పత్తి చేస్తున్న రైతులకు గిట్టుబాటు ధర చెల్లించాలని, ప్రస్తుత చట్టంలోని శిక్షలను పెంచుతూ ఉత్పత్తిదారులు, ఆర్గనైజర్లకు వర్తింపజేయాలని అభిప్రాయపడ్డారు. ఇక్కడ కమిటీ సభ్యుడు నరసింహారెడ్డి, కమిషనరేట్ కార్యాలయ ప్రతినిధి పుష్పరాణి, వ్యవసాయ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలు ఉషారాణి, శ్రీవాణి, విజయభాస్కర్, మధుకర్, జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రం(కేవీకే) ప్రతినిధి విజయ్, కరీంనగర్ జిల్లా వ్యవసాయాధికారిణి జే భాగ్యలక్ష్మి, ఏడీఎలు, ఏఈవోలు, ఉత్పత్తిదారులు, ఆర్గనైజర్లు, డీలర్లు ఉన్నారు.

జమ్మికుంట 'కాంగ్రెస్'లో భగ్గుమన్న విబేధాలు

జమ్మికుంట, జూన్ 12: జమ్మికుంట కాంగ్రెస్ పార్టీలో విబేధాలు భగ్గుమన్నాయి. పట్టణ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడిపై అదే పార్టీకి చెందిన కాంగ్రెస్ నాయకుడు, ఇల్లందకుంట దేవస్థానం మాజీ చైర్మన్ కర్రతో దాడి చేయడం కలకలం రేపింది. బాధితుడి ఫిర్యాదు మేరకు సీఐ రామకృష్ణ కేసు నమోదు చేశారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లిలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కసుబోజుల వెంకన్న(వెంకటేశ్వర్లు), సమీపకాలనీలో మరో నాయకుడు దేశిని కోటి(కోటేశ్వర్) ఉంటున్నారు. అయితే వెంకన్న, కోటి పార్టీలో వేర్వేరు వర్గాలుగా పనిచేస్తున్నారు. కాగా, బుధవారం రాత్రి కోటేశ్వర్, మరో గుర్తు తెలియని వ్యక్తితో కలిసి వెంకన్న ఇంటికి వెళ్లాడు. రాబోయే ఎన్నికల్లో తనకే మద్దతు పలుకాలని బెదిరించాడు. అంతేకాకుండా కర్రతో దాడి చేశాడు. తలపై కొట్టగా తీవ్రగాయాలయ్యాయి. అంతేకాకుండా అడ్డువచ్చిన వెంకన్న భార్యను కూడా కర్రతో దాడి చేశాడనే ఫిర్యాదు మేరకు దేశిని కోటేశ్వర్‌పై కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ చెప్పారు.

జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా తుమ్మల

కరీంనగర్, జూన్ 12 (నమస్తే తెలంగాణ): కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు బాధ్యతలు అప్పగించారు. ఇప్పటి వరకు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి జిల్లా ఇన్‌చార్జ్ మంత్రిగా వ్యవహరించగా, మంత్రివర్గ విస్తరణ తర్వాత మరోసారి ఇన్‌చార్జి మంత్రులను మార్చారు. అందులో భాగంగా తుమ్మలకు కరీంనగర్ బాధ్యతలు అప్పగించారు. కాగా, కరీంనగర్ ఉమ్మడి జిల్లాకు చెందిన మంత్రులకు ఇతర జిల్లాల ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించారు. పొన్నం ప్రభాకర్ హైదరాబాద్ ఇన్‌చార్జి మంత్రిగానే కొనసాగుతుండగా, మరో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును రంగారెడ్డి జిల్లాకు, కొత్తగా మంత్రి వర్గంలో చోటు దక్కించుకున్న అడ్లూరి లక్ష్మణ్‌కు నల్లగొండ ఇన్‌చార్జి మంత్రిగా బాధ్యతలు అప్పగించారు.

బకాయిలు విడుదల చేయాలి

చొప్పదండి, జూన్12: సోషల్ వెల్ఫేర్, గిరిజన సంక్షేమశాఖల సహకారంతో బెస్ట్ అవైలబుల్ స్కీం కింద కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు రెండేళ్లుగా చెల్లించాల్సిన రూ.175 కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మచ్చ రమేశ్ గురువారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏటా ఫీజులు చెల్లించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం రెండేండ్లుగా రూ.175 కోట్లు చెల్లించకుండా దళిత, గిరిజన విద్యార్థులపై తీవ్ర వివక్ష పాటిస్తున్నదని ఆరోపించారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని..

- దంపతులిద్దరూ మృతి
- బొంతుపల్లిలో విషాదం

రామస్వామి -పుష్పలీల(ఫైల్)

శంకరపట్నం, జూన్ 12: గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో మోపెడ్‌పై వెళ్తున్న భార్యాభర్తలకు తీవ్ర గాయాలయ్యాయి. భార్య అకడికక్కడే మృతి చెందగా, భర్తకు దవాఖానలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ ఘటనతో బొంతుపల్లి గ్రామంలో విషాదం చోటుచేసుకున్నది. వివరాల్లోకి వెళ్తే.. శంకరపట్నం మండలం బొంతుపల్లి గ్రామానికి చెందిన తాడికొండ రామస్వామి (65)-పుష్పలీల(60) దంపతులు. వ్యక్తిగత పనిపై బొంతుపల్లి నుంచి హుజురాబాద్‌కు బైక్‌పై బయలుదేరారు. కాచాపూర్-వీణవంక రహదారిపై కాచాపూర్ శివారులోని మూలమలుపు వద్ద గుర్తుతెలియని వాహనం వీరిని ఢీకొనడంతో పుష్పలీల అక్కడికక్కడే మృతిచెందగా, రామస్వామికి తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న 108 సిబ్బంది రామస్వామిని హుజూరాబాద్ దవాఖానకు తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందాడు. రోడ్డు ప్రమాదంలో దంపతులిద్దరూ మృతిచెందడంతో బొంతుపల్లిలో విషాదం నెలకొన్నది. కాగా, ఘటనాస్థలాన్ని ఎస్ఐ రవి, సిబ్బంది పరిశీలించారు.

పెళ్లయిన నెలకే యువకుడి ఆత్మహత్య

తిమ్మాపూర్, జూన్12: పెళ్లయిన నెలరోజులకే ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికుల వివరాల ప్రకారం.. తిమ్మాపూర్ మండలం రేణికుంట గ్రామానికి చెందిన పెసర శ్రీకాంత్ (30)కు గత నెల 16న వివాహమైంది. పెళ్లయిన వారం తర్వాత అతడి భార్య పుట్టింటికి వెళ్లగా, తర్వాత శ్రీకాంత్ సైతం వెళ్లాడు. అక్కడి నుంచి తిరిగివచ్చిన శ్రీకాంత్ దిగాలుగా ఉంటూ కుటుంబ సభ్యులకు కనిపించాడు. ఈ క్రమంలో ఈనెల 2న ఇంట్లో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించగా, కుటుంబ సభ్యులు దవాఖానకు తీసుకెళ్లారు. చికిత్స పొందుతూ బుధవారం రాత్రి పరిస్థితి విషమించి చనిపోయాడు. శ్రీకాంత్ సోదరుడు వంశీకుమార్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీకాంత్ తెలిపాడు.

లయన్స్ క్లబ్ కృషి అభినందనీయం

జ్యూట్ బ్యాగులను అందజేస్తున్న వీసీ ఉమేశ్‌కుమార్

విద్యానగర్, జూన్ 12: పర్యావరణ పరిరక్షణలో లయన్స్ క్లబ్ అందిస్తున్న కృషి అభినందనీయమని శాతవాహన యూనివర్సిటీ ప్రొఫెసర్ ఉమేశ్‌కుమార్ పేర్కొన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ గోల్డెన్ శాతవాహన ఆధ్వర్యంలో శాతవాహన యూనివర్సిటీలో పని చేస్తున్న సెక్యూరిటీ అధికారులు, సిబ్బందికి మంగళవారం జ్యూట్ బ్యాగ్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రవికుమార్, క్లబ్ అధ్యక్షుడు లయన్ మానువాడ శంకర్, కార్యదర్శి లయన్ ననువాల గిరిధర్‌రావు, పాస్ట్ ప్రెసిడెంట్ లయన్ అక్కినపల్లి అజయ్‌కుమార్, ఫస్ట్ వైస్ ప్రెసిడెంట్ లయన్ పాశం నర్సింహారెడ్డి, సెకండ్ వైస్ ప్రెసిడెంట్ లయన్ చిలుపూరి రాములు, డైరెక్టర్ లయన్ అలిశెట్టి శ్రీనివాస్, ప్రొఫెసర్లు హరికాంత్, సురేశ్‌కుమార్, కిశోర్, కృష్ణకుమార్, సెక్యూరిటీ అధికారి దాది సుధాకర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నైపుణ్యం కావాలి

హుజూరాబాద్ రూరల్, జూన్12: ఉద్యోగ సాధనలో ప్రతి విద్యార్థికి ప్రయోగాత్మ నైపుణ్యం కావాలని సింగాపూర్ కిట్స్ డైరెక్టర్ డాక్టర్ కందుకూరి శంకర్ పేర్కొన్నారు. గురువారం సింగాపూర్ కిట్స్ కళాశాలలో సీఈ, ఈఈఈ, సీఎస్‌సీ విభాగాల ఫైనలియర్ విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. అనంతరం విద్యార్థులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కళాశాల రిజిస్ట్రార్, హ్యూమానిటీస్ సైన్స్ అధిపతి డాక్టర్ రాజేశ్వరరావు, అకాడమిక్ డీన్ డాక్టర్ మల్లయ్య, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి డాక్టర్ రవీంద్రబాబు, సివిల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి డాక్టర్ అనిల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ అధిపతి డీన్ డాక్టర్ యోగేష్ పుండలిక్, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

సాంకేతికతను వినియోగించాలి

తిమ్మాపూర్, జూన్12: రైతులు పంటల సాగులో సాంకేతికతను వినియోగించాలని భారతీయ వ్యవసాయ పరిశోధన మండల శాస్త్రవేత్త డాక్టర్ మహేశ్ సూచించారు. వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ శిక్షణ కార్యక్రమంలో భాగంగా జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో గురువారం పర్లపల్లి, నుస్తులాపూర్ గ్రామాల్లోని రైతు వేదికల్లో రైతులకు అవగాహన కల్పించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా రైతులకు లభించే సాంకేతికత, పథకాల గురించి వివరించారు. ఇక్కడ ఏఈవోలు ప్రవీణ్, శిరీష, రైతులు, తదితరులు ఉన్నారు.

అవగాహన సదస్సు

కోర్టుచౌరస్తా, జూన్ 12: ప్రపంచ బాలకార్మికుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కె వెంకటేశ్ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల(గంజ్) లో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. విద్యార్థులకు బాలకార్మికుల నిర్మూలన చట్టాలపై అవగాహన కల్పించారు. ఇక్కడ లీగల్ ఏడ్ డిఫెన్స్ కౌన్సిల్ మహేశ్, టీచర్లు, తదితరులున్నారు.

అప్రమత్తంగా ఉండాలి

శంకరపట్నం, జూన్ 12: సీజనల్ వ్యాధులపై వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని డీఎంహెచ్‌వో డాక్టర్ వెంకటరమణ సూచించారు. గురువారం ఆయన జాతీయ కీటక నిర్మూలన అధికారి ఉమాశ్రీతో కలిసి మండల కేంద్రంలోని పీహెచ్‌సీ, తాడికల్ హెల్త్ సబ్‌సెంటర్‌ను సందర్శించారు. ఇక్కడ పీహెచ్‌సీ వైద్యాధికారి శ్రావణ్ కుమార్, హెల్త్ సూపర్‌వైజర్ సరోజినీదేవి, ఏఎన్ఎం వినోద, ఆశ కార్యకర్త లావణ్య, తదితరులు ఉన్నారు.

సర్కారు బడుల్లోనే నాణ్యమైన విద్య

గన్నేరువరం, జూన్12: ప్రైవేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తున్నామని జిల్లా విద్యాశాఖ అధికారి మొండయ్య పేర్కొన్నారు. గురువారం ఆయన మండలంలోని పలు పాఠశాలలు, మండల విద్యాధికారి కార్యాలయాన్ని సందర్శించి పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం కస్తూర్బాగాంధీ బాలిక విద్యాలయం కోసం కేటాయించిన స్థలాన్ని పరిశీలించారు. గోపాల్‌పూర్‌లో మూతపడిన పాఠశాలను పునఃప్రారంభించారు. తర్వాత విద్యార్థులకు ప్రభుత్వం అందించిన పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. ఇక్కడ జిల్లా జీసీడీవో కృపారాణి, ఎంఈవో కే రామయ్య ఉన్నారు.

శాతవాహనలో ఎంఫార్మసీ కోర్సు

కరీంనగర్ కమాన్‌చౌరస్తా, జూన్ 12 : శాతవాహన యూనివర్సిటీ పరిధిలో ఎం ఫార్మసీ కోర్సుకు ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆమోదం తెలిపినట్లు విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఉమేశ్‌కుమార్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఫార్మకాలజీ, ఫార్మాసిటిక్స్, ఫార్మాసిటికల్ అనాలసిస్ విభాగాల్లో 15సీట్ల చొప్పున మొత్తం 45సీట్లకు 2025-26 విద్యాసంవత్సరంలో అడ్మిషన్స్‌కు అనుమతి లభించినట్లు ఆయన చెప్పారు.

ఆయిల్‌పామ్ సాగుపై అవగాహన

వీణవంక, జూన్ 12: ఘన్ముకలో ఆయిల్‌పామ్ సాగుపై లోహియా కంపెనీ వైస్‌ప్రెసిడెంట్ ప్రదీప్ పట్నాయక్ రైతులకు అవగాహన కల్పించారు. ఆయిల్‌పామ్ సాగు చేసిన రైతులు గుడిపాటి శివారెడ్డి, నందికొండ మల్లారెడ్డి, మాధవరెడ్డితోపాటు ఈ కార్యక్రమానికి విచ్చేసిన మాజీ ఎంపీటీసీ నాగిడి సంజీవరెడ్డి, సొసైటీ డైరెక్టర్ మధుసూదన్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ టీ కొమురయ్య, జమ్మికుంట ఏఎంసీ డైరెక్టర్ ఎండీ రషీద్‌పాషాలను లోహియా కంపెనీ ఆధ్వర్యంలో సన్మానించారు.

ఆర్టిస్ట్ షో ప్రదర్శన

విద్యానగర్, జూన్ 12: కరీంనగర్ మలబార్ గోల్డెన్ డైమండ్స్‌లో అక్షయ ఆర్టిస్ట్ షో ఆభరణాల ప్రదర్శనను నిర్వహించారు. మాజీ ఎంపీపీ స్వర్ణలత బ్రాండెడ్ ఆభరణాల ప్రదర్శనను ప్రారంభించి, మాట్లాడారు. అన్ని రకాల వయస్సు గల వారికి అనుగుణంగా గోల్డ్, డైమండ్, ప్రీసియా స్టోన్స్, అన్‌కట్ డిజైన్స్ అందుబాటులో లభిస్తాయన్నారు. ఈ ఆఫర్ ఈ నెల 13 నుంచి 16వరకు మాత్రమే అందుబాటులో ఉంటుందని మలబార్ స్టోర్ హెడ్ ఫవాజ్ తెలిపారు. ఇక్కడ అసిస్టెంట్ డైరెక్టర్ సంజయ్, స్టోర్ మేనేజర్ సోహల్, అసిస్టెంట్ మేనేజర్ సిద్ధాంత్, అకౌంటెంట్ అజయ్, మార్కెటింగ్ ఇన్‌చార్జి శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

14న జాతీయ లోక్ అదాలత్: సీపీ

హౌసింగ్‌బోర్డుకాలనీ, జూన్ 12: కేంద్ర, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాల మేరకు కరీంనగ